జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 15 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 8

## సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి... ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, ఏప్రిల్ 14,(ప్రజాజ్యోతి) :** గండుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తూ యువతకు విస్తృత

మిగతా 2 లో...




6 లో..

# పాత కాయిన్స్ వ్యాపారం పేరిట కొత్త మోసాలు

- రూ.750తో మొదలై లక్షల దోపిడీ
- ఆశపడి అడుగు వేస్తే భారీ నష్టం ఖాయం
- గ్రామాల్లో అమాయకులే టార్గెట్
- రిజిస్ట్రేషన్ ఫీజుతో మొదలు... తర్వాత లక్ష డిపాజిట్ డిమాండ్
- ప్రజాజ్యోతి కథనంతో బయట పడుతున్న నిజాలు
- బాధితుడి అనుభవంతో బహిర్గతమైన స్కామ్ పద్ధతి

సోషల్ మీడియా ఆధారంగా జరుగుతున్న రూ. 5 కాయిన్స్ మోసం మరింత ప్రమాదకర దశలోకి వెళుతుంది. ఇప్పటివరకు కాయిన్స్ సేకరణ జరపాలని సూచించి ఎగ్జిబిషన్‌ల పేరుతో ప్రజలను ఆకర్షించిన మోసగాళ్లు ఇప్పుడు ముందస్తు చెల్లింపుల పేరుతో డబ్బులు దోచుకునే కొత్త వ్యూహాన్ని అమలు చేస్తున్న ఘటనలు బయటపడుతున్నాయి. ప్రజాజ్యోతి పత్రికలో వచ్చిన కథనం తరువాత స్పందించిన ఒక బాధితుడు ఈ మోసం ఎలా జరుగుతుందో పూర్తి వివరాలతో వెల్లడించడం సంచలనంగా మారింది.

● కొత్తగూడెం, ప్రజాజ్యోతి

## ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు



- దళిత నేతల నేతృత్వంలో అంబేద్కర్ కు ఘన నివాళులు
- ముఖ్య అతిథులుగా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు హాజరు
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో జిల్లా అధికారుల ఘన నివాళులు
- జయంతి వేడుకల్లో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ

**కొత్తగూడెం, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** డా బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవ వేడుకలను దళిత నేతల నేతృత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీమతి శ్రీలత ఆధ్వర్యంలో, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ అంతోటి పాల్, కూసపాటి శ్రీనివాస్, మద్దెల శివ కుమార్, సుబ్బారపు మధుసూదన్ రావు, పీక క్రిష్ణ, కోలపురి ధర్మరాజు, సలిగంటి శ్రీనివాస్ ప్రత్యేక గౌరవ అధ్యక్షుల సమక్షంలో కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు

మిగతా 2 లో...

## వేసవి కాలంలో అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలి

- భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట



**భద్రాచలం, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి:** మారుమూల గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు వహిస్తే ఎటువంటి ఆస్తి నష్టం కానీ ప్రాణ నష్టం కానీ సంభవించకుండా సురక్షితంగా ఉండవచ్చునని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు. మంగళవారం తన ఛాంబర్ నేటి నుంచి ఏప్రిల్ 14 వరకు జరగనున్న అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను అగ్నిమాపక శాఖ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటల్స్, హాస్పిటల్, పాఠశాలలు, పల్లె ప్రాంతాలలో గడ్డివాముల దగ్గర, తాటాకు ఇండ్లలో, వంట ఇంట్లో అజాగ్రత్త

మిగతా 2 లో...

## రోడ్డు భద్రత – ప్రతి ఒక్కరి బాధ్యత'అరైవ్-అలైవ్' అవగాహన

- బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం
- గ్రామస్తులకు హెల్మెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే
- రోడ్డు ప్రమాదాల నివారణకై వాహనదారులు సహకరించా లి - ఎమ్మెల్యే కోరం



టేకులపల్లి,ఏప్రిల్ 14,ప్రజాజ్యోతి,తెలంగాణ ప్రభుత్వం ప్రష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా టేకులపల్లి మండలంలో సులానగర్ గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణపై 'అరైవ్–అలైవ్' అవగాహన సదస్సు మంగళ వారం టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో

మిగతా 6 లో...

## వేసవి కాలంలో అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

వలన వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. అగ్ని ప్రమాదాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ వారోత్సవాలు దోహదపడతాయని పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది ప్రాణాలకు తెగించి సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. వారోత్సవాల్లో భాగంగా వారం రోజులపాటు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణపై ప్రదర్శనలు, అవగాహన సదస్సులు అగ్నిమాపక శాఖ వారు నిర్వహిస్తారని ప్రజలు ఆ ప్రదర్శనలను తిలకించి అగ్ని ప్రమాదం జరిగిన సందర్భంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం అగ్నిమాపక కేంద్రం ఇన్చార్జి ఫైర్ ఆఫీసర్ ఎండి.సాధిక్ సిబ్బంది రమేష్, కుమార్, వెంకట్రామిరెడ్డి, హరీష్, ప్రకాష్ , నవీన్ , కిరణ్ పాల్గొన్నారు.

## సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి... ఎమ్మెల్యే జారె



(మొదటి పేజీ తరువాయి...)

అవకాశాలు కల్పిస్తున్నదని తెలిపారు. ఈ తరహా కోచింగ్ క్యాంపులు విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో దోహదపడతాయని అన్నారు.విద్యార్థులు ఈ క్యాంప్ ను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో సాధన చేస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెచ్చు ఈదప్ప, మడకం రాజేష్, ఇతర ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళులు



**దమ్మపేట,ఏప్రిల్ 14,(ప్రజాజ్యోతి) :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మందలపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని జై భీమ్ పోరాట సమితి ఆధ్వర్యంలో, ఆదివాసి సంక్షేమ పరిషత్ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ నాయకులు తెల్లం రామారావు దొర మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం రచన ద్వారా దళిత, గిరిజన బిడ్డలకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభించాయని పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు కొర్సా వెంకటేష్ దొర, ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు కుంజా చిన్న బాబు, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు కారం రాందాస్, పాయం పవన్ కుమార్, మండల నాయకులు సనప రాజేష్, వెల్కమ్ రాము, అలాగే ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు కొర్సా వీదరాజు, పెనుబల్లి రమేష్, వాడే వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు





(మొదటి పేజీ తరువాయి...)

వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. దళిత నేతల ఐక్యతతో జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**››› డా. బి.ఆర్. అంబేద్కర్ గొప్ప మహనీయుడు: కలెక్టర్ అంకిత్**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ గొప్ప మహనీయుడు అని కొనియాడారు. స్వాతంత్ర్యం అనంతరం దేశానికి రాజ్యాంగం అవసరమైన సమయంలో అంబేద్కర్ తన మేధస్సుతో దేశానికి మార్గదర్శకుడయ్యారని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని ఒక వ్యక్తి–ఒక ఓటు సూత్రాన్ని స్థాపించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

**››› రాజ్యాంగమే దేశ ఐక్యతకు పునాది: ఎస్పీ రోహిత్ రాజు**

ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ భిన్న కులాలు, మతాలు, భాషలు ఉన్నప్పటికీ భారతదేశాన్ని ఐక్యంగా నిలబెట్టింది రాజ్యాంగమేనని పేర్కొన్నారు. తక్కువ సవరణలతో సమర్థవంతంగా కొనసాగుతున్న రాజ్యాంగం అంబేద్కర్ దూరదృష్టికి నిదర్శనమన్నారు.

సమానత్వం, మానవతా విలువలను పాటించాలని సూచించారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 14 నుంచి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే "Arrive Alive" కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, మద్యపానం చేసి వాహనం నడపకూడదని అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమానికి ఎస్సి హాస్టల్ విద్యార్థులతో పాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జయంతి వేడుకల అనంతరం అన్నదానా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె సాబీర్ పాషా, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్, వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, కొత్తగూడెం పోలీస్ శాఖ అధికారులు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, జిల్లా అధికారులు, దాసరి శ్రీనివాస్, చదలవాడ సూరి, కోట శివశంకర్, భూపతి అశోక్, కొప్పురి నవతన్, నాగేందర్, గడిపెల్లి కవిత, మాధవిలత,బడికెల పుష్పలత, మేదిని లక్ష్మీ, కరిష రత్నకుమారి, కనుకుంట్ల నిర్మల, నక్క సృజన, కనుకుంట్ల శ్రీను, గుండా రమేష్, మోదుగు జోగారావు, దసలపూడి భాస్కర్, బరిగెల భూపేష్, మద్దెల సుదీర్, ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల నేతలు పాల్గొని ప్రశాంగించారు.

# అభివృద్ధా .... అరాచకమా..!

- పంతం పడుతున్నారు..పనులు చేస్తారా..?
- రహదారి విస్తరణ పేరుతో... రాచరిక పాలన చేస్తున్నారా..?
- 50 అడుగుల వెడల్పు ... అవసరానికెనా..?
- చిన్న వ్యాపారుల బ్రతుకులపై తీవ్ర ప్రభావం పడనుందా..!
- అధికారులారా...ఆలోచించండి..!



**ములకలపల్లి, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :** ఏ ప్రాంతంలో అయినా అభివృద్ధి అంటే ఆ ప్రాంతం సామాజికంగా ఆర్థికంగా ముందుకెళ్లేందుకు దోహదపడుతుంది. అంతేగాని కొందరి పంతం కోసం అవసరం లేని చోట కూడా అభివృద్ధి పేరుతో చిన్నాచితక వ్యాపారుల జీవితాలను ఛిద్రం చేసే పనులను అభివృద్ధి అనాలా.. అరాచకం అనాలా.. అధికారులారా ఆలోచించండి... మండలంలోని జగన్నాథపురం గ్రామంలో దమ్మపేట–పాల్వంచ ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న దుకాణాలను ఖాళీ చేయాలని అధికారులు గత రెండు నెలలుగా వ్యాపారులపై ఒత్తిడి తెస్తున్నారు. రోడ్డు వెడల్పు పనులు చేపట్టకుండా 50 అడుగులు ఖాళీ చేయాలని ఆదేశించడం పలు అనుమానాలకు తావిస్తోంది.ఏళ్లుగా రోడ్డు పక్కన చిన్న పాటి తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసి జీవనం సాగిస్తున్న వ్యాపారులను అకస్మాత్తుగా తొలగించాలన్న చర్యలతో వారి జీవనాధారం ప్రమాదంలో పడింది. సాధారణంగా ఆర్ & బి పరిధిలో రహదారి మధ్య నుంచి 12–15 మీటర్ల వరకు మాత్రమే నియంత్రణ ఉంటుంది.

అయితే ఇక్కడ ఎటువంటి అభివృద్ధి పనులు లేకుండానే 50 అడుగులు ఖాళీ చేయమని చెప్పడం ప్రశ్నార్థకంగా మారింది. మండల కేంద్రంలో ఇదే విధమైన పరిస్థితుల్లో 50 అడుగుల నిబంధనను తరువాత 45, ఆపై 40 అడుగులకు దుకాణాలు విస్తరించినా నోరుమెదపని, అధికారులు జగన్నాథపురంలో మాత్రం కఠినంగా అమలు చేయడం పై వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది అధికారులు పేరుతో బెదిరింపులు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పెద్ద నిర్మాణాల చేపట్టిన వారిని సాకుగా చూపి, చిన్న వ్యాపారులపైనే ఒత్తిడి పెరగడం వెనుక రాజకీయ లేదా వ్యక్తిగత ప్రయోజనాలున్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు కఠిన నిర్ణయంతో చిన్న వ్యాపారులు, అనాదిగా సింగల్ రోడ్డు ఉన్న సమయంలో 33 అడుగుల పరిధిలో ఉన్న వ్యాపారులు సర్వసం కోల్పోయి రోడ్డుపై పడే పరిస్థితి వచ్చింది.

అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదు, మా జీవనాధారాన్ని కాపాడాలని అధికారులను, స్థానిక ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు.

# కత్తి బాలకృష్ణ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**సుజాత నగర్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 14 :** మండలం లో సుజాతనగర్ సెంటర్ నందు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రాంగణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవాసమితి అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కత్తి బాలకృష్ణ నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.కార్యక్రమం ప్రారంభంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆయన చేసిన సేవలు, సమాజంలో సమానత్వం కోసం చేసిన పోరాటం గురించి వివరించారు. అణగారిన వర్గాలకు హక్కులు కల్పించడంలో ఆయన పాత్రను కొనియాడుతూ, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నాయకులు స్పష్టం చేశారు.కత్తి బాలకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన దారిలో నడవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు ఆయన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సభలో పాల్గొన్న నాయకులు అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నాగ సీతారాములు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత రావు, ఇరవై ఒకటవ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి, ఇరవై రెండవ విభాగం కార్పొరేటర్ లింగం పుష్పవతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బత్తుల వీరయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు చింతలపూడి జగన్, సిపిఎం పార్టీ మండల అధ్యక్షుడు వీర్ల రమేష్, సిపిఎం పార్టీ రైతు సంఘాల నాయకుడు నల్లగోపు పుల్లయ్య, బచ్చల కూర శ్రీను, సిపిఎం పార్టీ యువ నాయకుడు ఉడుగుల శ్రీకాంత్, బ్లూ ఇండియా పార్టీ జిల్లా నాయకుడు ముఖ్య, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు భూక్య రాజేష్, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఏలూరి శ్రీనివాస్, దేవి ప్రసాద్, బుడగ జంగాల జిల్లా నాయకులు, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు చెల్ది రవి, సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకుడు కత్తి వెంకన్న, కాగాడి బాబు, చర్ల అమృత రావు, గంగపురి వెంకటేశ్వర్లు, బీసీ సంఘం, మున్నూరు కాపు సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు సాంబశివరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నిర్వాహకులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి మరింత విస్తరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ వేడుకలు ప్రాంతంలో ఐక్యతకు, సామాజిక చైతన్యానికి నిదర్శనంగా నిలిచాయి.

## 16వ తేదీన మండల స్థాయి సమావేశం

- – ఎంపీడీవో వెంకటేశ్వరరావు



**పినపాక,ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** పినపాక మండలంలో ఈ నెల 16వ తేదీన మండల స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశం జివిఆర్ ఫంక్షన్ హాల్లో జరుగుతున్న ఈ కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై సమీక్ష నిర్వహించి, లబ్ధిదారులతో ప్రత్యక్షంగా చర్చించనున్నారన్నారు.ప్రభుత్వ పథకాల లబ్ధిదారులందరూ తప్పనిసరిగా సమావేశానికి హాజరై తమ సమస్యలు, సూచనలు తెలియజేయాలని ఎంపీడీవో వెంకటేశ్వరరావు కోరారు.ఈ సమావేశంలో మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి



**చర్ల, ఏప్రిల్ 14:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. చర్ల మండల బీజేపీ అధ్యక్షులు నూప రమేష్ పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులరహిత సమాజం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాకుండా, దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడమే కాకుండా వాటిని నిజ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. జ్ఞానప్రదాతగా అంబేద్కర్ విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన ఆయన మార్గంలో యువత నడవాలని సూచించారు. భారతదేశం నేడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా విరాజిల్లుతోందంటే అది ఆయన రూపొందించిన రాజ్యాంగ ఫలమేనని గుర్తుచేశారు. 'శిక్షించు, సంఘటించు, పోరాడు' అన్న అంబేద్కర్ నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని యువత సామాజిక మార్పులో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నెంబర్ బాబా పాహిం, మండల ఎంపీటీసీ ఇన్చార్జ్ సరియం ధర్మరాజు, గూనూరి రమణ,మండల కార్యదర్శి ముత్తవరపు శ్రీనివాసు చారి ,సుక్కా శివ, బోడిక సందీప్, శ్రీను , సయ్యద్ సానోర్.తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు యువతకు ఆదర్శం

**బూర్గంపహాడ్,ఏప్రిల్14 (ప్రజా జ్యోతి):** అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని సారపాక మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్ అన్నారు.మండలంలోని సారపాక వెంకటరమణ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగ పరంగా అనేక చట్టాలు తీసుకువచ్చి వారి అభ్యున్నతి అంబేద్కర్ కోసం కృషి చేశారని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను నేటి యువత ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడని న్యాయశాఖ ఆర్థికవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త, రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సేవ సమితి అధ్యక్షురాలు దాసరి వెంకట రమణ, జానకమ్మ, రాణి, జె. బి. యూత్ యువకులు మోహన్, రాంబాబు, తుమ్మల కిరణ్, చెలికాని జర్జ్, గణేష్, శ్రీను, రంగా,అంబేద్కర్ శ్రీ కృష్ణ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



## మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**పినపాక,ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు ,పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో ,తహసిల్దార్ కార్యాలయాల్లో జరిగిన వేడుకల్లో భాగంగా తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ ఏడీ తాతారావు,ఎంపీడీవో వెంకటేశ్వరరావు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు భారతదేశ ప్రజల సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం పై ప్రతిబింబిస్తాయని అన్నారు. ఆయన కృషి తోటే దేశ పౌరులకు భారత రాజ్యాంగం రూపంలో సమాన హక్కులు లభించాయని, దళితులు, పేదలు, అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యను ఆయుధంగా చేసుకొని వారి జీవితాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న నిర్వహించుకుంటామని, జయంతి వేడుకలు పండుగ మాత్రమే కాదని సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన సందర్భంగా చూడాలని, దేశ పౌరులు అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేస్తూ సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

## అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు

- చర్ల బీఆర్ఎస్ మండల కమిటీ



**చర్ల, ఏప్రిల్ 14:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న,డా.బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా చర్ల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నాను అని పేద, బడుగు బలహీనవర్గాల శ్రేయస్సు, దేశ అభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ సమాజంలో అంటరానితనం నిర్మూలన, వివక్షపై అలుపెరుగని పోరాటం చేశారు అని భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుంది అని భారతరత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశానికి వారు అందించిన సేవలను స్మరించుకుందాం అని అన్నారు.ఈ కార్యక్రమం లోబీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ , రాము, తోటపల్లి మాధవరావు, పంజా రాజు,బత్తుల వీరన్న ,ఎడ్ల రామదాస్, కనుకు వీరభద్రం ,అలవాల కృష్ణ ,యన్నమూరి సృజన్, కుక్కడపు సాయి, చెన్నుమల్ల వంశీ, ఆర్ఎంపీ రాజు, నరసింహారావు ,సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డిప్యుటీ సీఎం, రెవిన్యూ శాఖ మంత్రుల రాక






**భద్రాచలం, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి:** భద్రాచలంలో నేడు రాష్ట్ర డిప్యుటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క, రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు పర్యటించనున్నారు. ఖమ్మం జిల్లా పర్యటన ముగించుకొని మధ్యాహ్నం 3.30 గంటలకు భద్రాచలం చేరుకుంటారు. ముందుగా వారు రామాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం సబ్‌కలెక్టరు కార్యాలయంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ అభివృద్ధి, నిర్మాణ పనుల పురోగతి సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం అభివృద్ధి పనులు చేపట్టే రామాలయ పరిసరాలను పరిశీలించనున్నారు.

# విద్యతోనే భవిష్యత్తు కాంతిమయం

**చర్ల, ఏప్రిల్ 14:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో స్థానిక వస్త్ర వ్యాపారి గాదంశెట్టి నరసింహారావు తండ్రి దివంగత గాదంశెట్టి బాలనర్సింహం వర్ధంతి సందర్భంగా వనవాసీ కొమరం భీం విద్యార్థి నిలయంకు 50 కేజీల బియ్యం, విద్యార్థులకు భోజనం, పండ్లు, స్వీట్స్ అందచేసారు. ఈ సందర్భంగా నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని గాదంశెట్టి కుటుంబీకులు అందిస్తున్న సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ప్రతి ఏటా తమ తల్లిదండ్రులు బాలనర్సింహం – సుబ్బలక్షి దంపతుల వర్ధంతి, జయంతి సందర్భంగా



విద్యార్థి నిలయంకు వితరణలను అందచేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తుండటం సంతోషకరమని అన్నారు. దేశ వ్యాప్తంగా వనవాసీ కళ్యాణ పరిషత్ గిరిజన విద్యార్థులు, ప్రజల విద్య ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని వెల్లడించారు. సంస్థ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా 245 విద్యార్థి నిలయాలను ఏర్పాటు చేసి జాతీయ భావాలు, దేశభక్తి కలిగిన విద్యార్థులను దేశానికి అందిస్తోందని తెలిపారు. వనవాసీ కళ్యాణ పరిషత్ కు ప్రభుత్వాల నుండి ఎటువంటి నిధులు రావని కేవలం గాదంశెట్టి కుటుంబం లాంటి దాతల ద్వారా నిధులను సేకరిస్తుందని పేర్కొన్నారు. గత రెండేల్లుగా పదుల సంఖ్యలో దాతలు ముందుకి వచ్చి విద్యార్థి నిలయ విద్యార్థులకు సహకారమందిస్తూ వారి చదువులలో బాగస్వాములు కావడం సంతృప్తినిస్తోందని అన్నారు. ఇకపై కూడా ఇటువంటి సహకారం అందచేసి విద్యార్థుల ఉన్నతికి పాటుపడాలని విజ్ఞప్తి చేసారు. విద్యార్థులు సైతం దాతల సహకారాన్ని వమ్ము చేయకుండా క్రమశిక్షణతో చదివి జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యద్వారానే భవిష్యత్ ఉంటుందన్న విషయాన్ని గమనంలోకి తీసుకుని ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమరం భీం విద్యార్థి నిలయం సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయ కమిటీ సభ్యులు పోలిన రమాదేవి, లవన్ కుమార్ రెడ్డి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి:** భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కుల సాధనకు మార్గదర్శకుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల్యం నుంచే కులవ్యవస్థను ఎదుర్కొంటూ ఉన్నత విద్యను అభ్యసించి ప్రముఖ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు, సంఘసంస్కర్తగా అంబేద్కర్ ఎదిగారని తెలిపారు. అంటరానితనం నిర్మూలన, కులవ్యవస్థ నిర్మూలన కోసం ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించి దేశానికి దిశానిర్దేశం చేశారని అన్నారు.స్వాతంత్ర్య భారతదేశపు తొలి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా సేవలందిస్తూ బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన అంబేద్కర్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సీఐలు ప్రతాప్, వెంకటేశ్వర్లు, ఇంద్రశేఖర్ రెడ్డి, కరుణాకర్, ఆర్ఐలు సుధాకర్, రవి, నరసింహారావు, లాల్ బాబు, కృష్ణారావు, ఎస్సైలు జి. ప్రవీణ్, జె. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**భద్రాచలం, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి:** భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు మరియు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా & సెషన్స్ జడ్జ్ శ్రీ వసంత్ పాటిల్ గారు మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం నెలకొల్పడం, రాజ్యాంగ పరిరక్షణకు అంకితభావంతో కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అంబేద్కర్ గారి దూరదృష్టి వల్లే దేశానికి బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పడిందని కొనియాడారు.అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి దుర్గాభవాని గారు మాట్లాడుతూ, అంబేద్కర్ గారి ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకాలని, ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవించి ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కొడాలి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, అంబేద్కర్ గారు రూపొందించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, న్యాయం, స్వేచ్ఛను కల్పించే మహత్తర గ్రంథమని పేర్కొన్నారు. సమాజంలో న్యాయస్ఫూర్తి పెంపొందించేందుకు న్యాయవాదుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.ప్రధాన కార్యదర్శి శ్రీ పూసాల శ్రీనివాసాచారి గారు మాట్లాడుతూ, అంబేద్కర్ గారి ఆశయాలను అనుసరించడం ద్వారా సమానత్వం, న్యాయం సాధ్యమవుతాయని, యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు శ్రీ కోటా దేవదానం గారు మాట్లాడుతూ అంబేద్కర్ గారు నిర్మించిన రాజ్యాంగం సామాజిక న్యాయం, సమానత్వానికి పునాది అయిందని దేశ నిర్మాణములో ఆయన సేవలు చిరస్మరణీయం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సున్నం రమేష్, సంయుక్త కార్యదర్శి, తాతా లలిత, కోశాధికారి దన్నాన రాము, లైబ్రరీ కార్యదర్శి పగడాల కవిత, సాంస్కృతిక కార్యదర్శి కొరసా కృష్ణార్జున రావు మరియు సీనియర్ న్యాయవాదులు శ్రీ ఎంవి రమణారావు, పసుపులేటి రాంబాబు, పేరాల వెంకటేశ్వర్లు, పేరాల నాగరాజు, పోకల మోహనకృష్ణ, రామ తిరుపతి, పడిసిరి శ్రీనివాసరావు, రవితేజ, బి రామకృష్ణ, వలవల సురేష్, కొత్తపల్లి రాంబాబు, కే శ్రీనివాసరావు, ఆశ్రిత, కోర్టు స్టాపు మరియు కుతాని సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## భద్రాచలంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు












**భద్రాచలం, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి:** భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ పోరాట యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భద్రాచలం పట్టణంలో వివిధ సంఘాలు, విద్యార్థి సంస్థలు, ఉపాధ్యాయ సంఘాలు ఘనంగా వేడుకలు నిర్వహించాయి. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతో పాటు, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు.ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితాంతం అంటరానితనం నిర్మూలన, కులవ్యవస్థ నిర్మూలన, స్త్రీ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో రాజకీయ, ఆర్థిక, సామాజిక అసమానతలు తొలగించి సమ సమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.
పట్టణంలోని పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ జ్ఞానం మనిషి జీవితానికి మూలాధారమని, చదువు మనలో వివేకం, నైతిక విలువలను పెంపొందించాలన్నారు. మతం మనిషి కోసం ఉండాలని, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా వివిధ దళిత సంఘాలు అంబేద్కర్ సెంటర్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు అంబేద్కర్ కేవలం ఒక వర్గానికే చెందిన నాయకుడు కాదని, అన్ని వర్గాలకు ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. చదువు అనే ఆయుధంతో అణగారిన వర్గాలకు దిశానిర్దేశం చేసిన మహనీయుడిగా ఆయనను గుర్తు చేశారు.పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే విద్యార్థి సంఘాలు నిర్వహించిన కార్యక్రమాల్లో అంబేద్కర్ ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని, ప్రతి విద్యార్థికి సమాన విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని డిమాండ్ చేశారు.ఆదివాసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన విద్యా మార్గమే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల్లో చైతన్యం నింపిన మహనీయుడిగా ఆయనను కొనియాడుతూ, ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు కుమార్తె వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**దమ్మపేట,ఏప్రిల్ 14,(ప్రజాజ్యోతి) :** మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు కుమార్తె 4వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి పలు నాయకులు హాజరై ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు ఆమె స్మృతులను గుర్తుచేసుకుంటూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అశ్వరావుపేట నియోజకవర్గ నాయకుడు సోడెం వెంకట్, అడ్వకేట్ మత్తే సతీష్, మాజీ సర్పంచ్ తాటి పోతురాజు, కుర్సం రాంబాబు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



# రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ కు ఘన నివాళులు

- సామాజిక న్యాయానికి ప్రతీక అంబేద్కర్
- భద్రాచలం ఎమ్మెల్యే. తెల్లం వెంకట్రావు





**చర్ల, ఏప్రిల్ 14: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పలువురు అధికారులు,రాజకీయ నాయకులు,సర్పంచ్ లతో కలిసి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అని అటువంటి మహనీయుని ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని వెల్లడించారు.దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేద్దామని అన్నారు.దానిలో భాగంగా భద్రాచలం నియోజకవర్గాన్ని అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. చర్ల మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు, మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు, ఏటీసీ కేంద్రం ఏర్పాటు కోసం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.అనంతరం తహసిల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీడీవో కె ఈదయ్య మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లనే నేడు అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం సమాన హక్కులు లభిస్తున్నాయని గుర్తు చేశారు.చర్ల సీఐ ఏ రాజు వర్మ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి చెందిన వ్యక్తి కాదని, దేశంలో అన్ని వర్గాల ప్రజల సామాజిక న్యాయం కోసం కృషి చేసిన వ్యక్తి అని అన్నారు.ఆయన చూపిన బాటలో విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణించి దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఆర్ నర్సిరెడ్డి, పి కేశవ్, పంచాయితీ కార్యదర్శి తోకల సురేష్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు,పంచాయతీ ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, ప్రముఖ కాంట్రాక్టర్ కొటెరు శ్రీనివాసరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు రామకృష్ణ, చీమలమర్రి మురళీకృష్ణ,పోలిన లంక రాజు, జిల్లా టిడిపి నాయకులు, రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు, ఆటో యూనియన్ అధ్యక్షులు పామర్రు బాలాజీ,ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ, జయంతి ఉత్సవ కమిటీ సమన్వయకర్త కొంగూరు రమణారావు, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తడికల లాలయ్య,మచ్చా రామారావు, జయంతి ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు దొడ్డా ప్రభుదాస్, కొంగూరు నరసింహారావు, కమిటీ కార్యదర్శి బందెల చంటి, ఉపాధ్యక్షులు ఎడెల్లి గణపతి, మచ్చ రాజా, కోశాధికారులు మచ్చ వీరభద్రం, మోత్కూరి ప్రభాకర్, సభ్యులు పొడుపుగంటి సమ్మక్క,కట్ట అమ్మాజీ,అలవాల కృష్ణ, నరసింహమూర్తి, కాళ్ళ కృష్ణ,తోటమల్ల విజయరావు, కారంపూడి సాల్మన్, కొప్పుల రాంబాబు, కొంగూరు సత్యనారాయణ,కొంగూరు శ్యామసుందర్, మేడబత్తిని గోవర్ధన్, చిట్టిమల్ల మురళి,మైపా జోగారావు, ముసలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి

- ఎమ్మెల్యే కోరం కనకయ్య



**టేకులపల్లి,ఏప్రిల్ 14,ప్రజాజ్యోతి:** భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని సులానగర్ సెంటర్,ఎంపిడిఓ ఆఫీస్ లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యంగ హక్కులపై ప్రజా ప్రతినిదులు అవగాహన కలిగి ఉండాలన్నారు.సామన్యుల కోసం అంబేద్కర్ అందించిన రాజ్యంగ హక్కులు దుర్వినియోగం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఆశయాలైన సామాజిక న్యాయం, సమానత్వం కొనసాగించడం అంటే కుల రహిత, వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమేనని తెలిపారు. విద్య, స్వయం ఉపాధి, చట్టపరమైన హక్కుల ద్వారా దళితులు, అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేయడమే అంబేద్కర్ కు మనం అందించే ఘన నివాళి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో మల్లీశ్వరి, కాంగ్రెస్ నియోజక వర్గం నాయకులు కోరం సురేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య దేవానాయక్, సర్పంచులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**పాల్వంచ, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ పరిధిలోని కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం 621/14ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కేటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ మేక ప్రభాకర్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ బాల్యం నుంచి కులవ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి, అంటరానితనం నిర్మూలనకు జీవితాంతం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం స్థాపనకు ఆయన చేసిన సేవలు అపారమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏడవ దశ చీఫ్ ఇంజనీర్ సూర్యనారాయణ, సూపరింటెండెంట్ ఇంజనీర్లు శివరాం రెడ్డి, యుగాపతి, జి. రాజకుమార్, హరిలాల్, మోక్షవీర్, ఉప ప్రధాన ఖాతాధికారి పి. రామారావు, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉప ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్, ప్రాంతీయ అధ్యక్షుడు వరికూటి శ్రీనివాసరావు, సంఘ కార్యదర్శి రాజయ్య, ధర్మరాజు, ఏడీఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

- పాల్గొన్న ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.
- నూతన విగ్రహ ఏర్పాటుకు హామీ.



**భద్రాచలం, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి:** ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అరికెళ్ల తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మరియు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే పట్టణంలో అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ దొర, ఉప సర్పంచ్ రత్నం కవిత, వార్డు మెంబర్లు చెంచు చిన్న సుబ్బారావు, నిట్ట రాజు, అశోక్ ఐక్యవేదిక ప్రతినిధులు పాల్గొన్నారు. ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ఐక్యతతోనే సామాజిక న్యాయం, రాజ్యాధికారం సాధ్యమవుతుందని వక్తలు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో నాయకులు ఈటే రాజేశ్వరరావు, మునాఫ్, గురజాల వెంకటేశ్వర్లు, ముర్ల రమేష్, ముద్దా పిచ్చయ్య, బొలిశెట్టి రంగారావు, భీమపాక పెదరాజు, చాట్ల రవికుమార్,తోకల దుర్గాప్రసాద్, దాసరి శేఖర్, తెల్లం రమణయ్య, తంబళ్ల వెంకటేశ్వరరావు, కల్లూరి జయ బాబు, కోటా కిషోర్ మహారాజ్, రవ్వ బద్రమ్మ, పొడుతూరి ప్రేమ్ సాయి, కుంజ శ్రీను, బాల నర్సారెడ్డి, ఈమంది నాగేశ్వరరావు, జిందా, లకావత్ వెంకటేశ్వర్లు,ఇసంపల్లి ముత్యం, అడ్వకేట్స్ పడిసిరి శ్రీనివాసరావు, పేరాల నాగరాజు, అంబేద్కర్, ఏర్పుల వెంకన్న, కొప్పుల వెంకట్ మహారాజ్, వలదాసు వెంకట నరసమ్మ, వేల్పుల సూర్య వాణి, గుండె సుహాసిని, పందాల సరిత,అడబాల వెంకటేశ్వర్లు, రత్నం రమాకాంత్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో మేధావులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

# చదువు సమానత్వం అంబేద్కర్ బాట

- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ





**చర్ల, ఏప్రిల్ 14: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం డాక్టర్ భీమ్ రావు రామ్ జీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ–చర్ల, విశ్వహిందూ పరిషత్ చర్ల ప్రఖండ,ఆటో యూనియన్ మిత్రుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భగా వారు మాట్లాడుతూడాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరివాడు అని ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు, హక్కులను తెలిపిన మహా నాయకుడు అని వారికి రిజర్వేషన్లు, హక్కులు కల్పించడమే కాదు విధులను కూడా సూచించారు అని ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎవరెవరికీ ఎంత రిజర్వేషన్ల ఉండాలి ఎంత వేతనాలు తీసుకోవాలో సమాజంలో ఎలా నడుచుకోవాలో రాజ్యాంగంలో క్లుప్తంగా వివరించారు అని అటువంటి మహోన్నత వ్యక్తి జయంతి రోజున ఆయనను స్మరించుకుందాం అని అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యతపై చేసిన సేవలను గుర్తుచేస్తూ యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఆయన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ–చర్ల, విశ్వహిందూ పరిషత్ చర్ల ప్రఖండ సభ్యులు, ఆటో యూనియన్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత – ప్రతి ఒక్కరి బాధ్యత'అరైవ్-అలైవ్' అవగాహన





(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించారు. ముత్యాలంపాడు క్రాస్ రోడ్ నుండి సులానగర్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్ని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో జరుగుతు న్న రోడ్డు ప్రమాదాల గణాంకా లను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతు న్నాయని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం,అతివేగం,ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడం,హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు,ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. టేకులపల్లి సిఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసే వారితో పాటు వెనుక కూర్చునే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు.కార్లు,ఇతర నాలుగు చక్రాల వాహనాలు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్టులు ధరించా లన్నారు.ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం నిబంధన విరుద్ధమని, ఓవర్‌టేక్ కేవలం కుడి వైపు నుండి మాత్రమే చేయాలన్నారు. భారీ వాహనాలు, నెమ్మదిగా వెళ్లే వాహనాలు ఎడమ వైపున, మిగిలినవి కుడి వైపున నడపాలన్నారు. ప్రధాన రహదారులపై పార్కింగ్ చేయరాదన్నారు. పార్కింగ్ లైట్లు లేకుండా పార్కింగ్ చేయరాదన్నారు. వాహనాలపై రేడియస్ స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. టేకులపల్లి ఎస్ఐ మాట్లాడు తూ రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలని, అప్రమత్తంగా, సురక్షితంగా ఉండటం చాల కీలకమని పేర్కొన్నారు.సురక్షితంగా రోడ్డు దాటడం కోసం పాఠశాలలు, పార్కుల దగ్గర రోడ్లపై "నెమ్మదిగా నడపండి" అనే సైన్ బోర్డులను గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, పలు గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు మెంబర్లు, మండల నాయకులు, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు


## టేకులపల్లిలో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



**టేకులపల్లి, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి:** మండలంలోని కోదండ రామాలయం దేవాలయంలో మంగళవారం అయ్యప్ప జన్మదిన వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పలు గ్రామాల నుంచి అయ్యప్పభక్తులు వేడుకలకు తరలివచ్చారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అర్చకులు శ్రీ అజయ్ సాయి చక్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, పడిపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.టేకులపల్లి మండలంలోని సర్పంచ్లు బోడ బాలు, లకావత్ నాకా, రాములు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృప కటాక్షం లో పొందినారు. ఈ కార్యక్రమం లో మండలంలోని గురు స్వాములు, స్వాములు, మహిళలు,అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.





# పాత కాయిన్స్ వ్యాపారం పేరిట కొత్త మోసాలు

- రూ.750తో మొదలై లక్షల దోపిడీ
- ఆశపడి అడుగు వేస్తే భారీ నష్టం ఖాయం
- గ్రామాల్లో అమాయకులే టార్గెట్
- రిజిస్ట్రేషన్ ఫీజుతో మొదలు... తర్వాత లక్ష డిపాజిట్ డిమాండ్
- ప్రజాజ్యోతి కథనంతో బయట పడుతున్న నిజాలు
- బాధితుడి అనుభవంతో బహిర్గతమైన స్కామ్ పద్ధతి

**సోషల్ మీడియా ఆధారంగా జరుగుతున్న రూ.5 కాయిన్స్ మోసం మరింత ప్రమాదకర దశలోకి వెళుతుంది. ఇప్పటివరకు కాయిన్స్ సేకరణ జరపాలని సూచించి ఎగ్జిబిషన్‌ల పేరుతో ప్రజలను ఆకర్షించిన మోసగాళ్లు ఇప్పుడు ముందస్తు చెల్లింపుల పేరుతో డబ్బులు దోచుకునే కొత్త వ్యూహాన్ని అమలు చేస్తున్న ఘటనలు బయటపడుతున్నాయి. ప్రజాజ్యోతి పత్రికలో వచ్చిన కథనం తరువాత స్పందించిన ఒక బాధితుడు ఈ మోసం ఎలా జరుగుతుందో పూర్తి వివరాలతో వెల్లడించడం సంచలనంగా మారింది.**

**● కొత్తగూడెం, ప్రజాజ్యోతి**

బాధితుడు దగ్గర ఉన్న ఆధారాలతో తన ఆవేదనను వ్యక్తం తెలియజేశారు. ముందోస్తూ జాగ్రత్తలు లేకుంటే అనేక మంది నష్టపోతారని హెచ్చరించారు.

### »» ముందు లక్షలు ఆశచూపి తర్వాత ఒత్తిడికి పాల్పడిన స్కామర్లు

బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మొదట తనను సంప్రదించిన వ్యక్తులు చాలా నమ్మకంగా మాట్లాడుతూ రూ.5 కాయిన్స్‌కు భారీ డిమాండ్ ఉందని చెప్పారని అన్నారు. ఒక్క కాయిన్‌కు అసాధారణ ధరలు వస్తాయని చెప్పడంతో ఆసక్తి కలిగిందని తెలిపాడు. కొద్ది రోజుల తరువాత మీ కాయిన్స్‌ను ప్రాసెస్ చేయడానికి రిజిస్ట్రేషన్ అవసరం అంటూ ₹750 చెల్లించాలని సూచించారని అన్నారు. ఈ మొత్తం పెద్దది కాకపోవడంతో చాలా మంది సులభంగా చెల్లించే అవకాశం ఉందని అందుకే తాను కూడా చెల్లించినట్టు పేర్కొన్నాడు. ఆ తర్వాత అసలు మోసం ప్రారంభమవుతుందని తెలిపారు.

### »» డిపాజిట్ లేకుండా డీల్ కుదరదన్న డ్రామా

రిజిస్ట్రేషన్ పూర్తయిందని చెప్పిన తర్వాత ఎగ్జిబిషన్‌లో అమ్మకం కోసం సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అంటూ ₹1 లక్ష డిమాండ్ చేశారని బాధితుడు వివరించాడు. ఈ డబ్బు చెల్లించకపోతే డీల్ క్యాన్సిల్ అవుతుందని ఇప్పటివరకు చేసిన ప్రాసెస్ కూడా వృథా అవుతుందని భయపెట్టారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ దశలోనే అనుమానం వచ్చి తాను వెనక్కి తగ్గినట్లు తెలిపాడు. మొదట చిన్న మొత్తం తీసుకుని మనలో నమ్మకం పెంచుతారాని తర్వాత పెద్ద మొత్తంతో దెబ్బ కొడతారు అంటూ బాధితుడు పేర్కొన్నారు.

### »» స్కామ్ వెనుక సైకాలజీ ప్లాన్

ఈ మోసం వెనుక మోసగాళ్లు స్పష్టమైన వ్యూహంతో పనిచేస్తున్నారని తెలుస్తోంది. మొదట చిన్న మొత్తంతో బాధితుడిని కమిట్ చేయించి ఆ తర్వాత పెద్ద మొత్తాలు అడగడం ద్వారా మానసిక ఒత్తిడి సృష్టిస్తున్నారు. ఇప్పటికే కొంత డబ్బు పెట్టినం కాబట్టి ఇంకొంచెం డబ్బులు కడితే పెద్ద లాభం వస్తుంది అనే భావనను ఉపయోగించుకుంటూ మోసగాళ్లు ప్రజలను వలలో వేస్తున్నారు.

ఈ దందా ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలను టార్గెట్ చేస్తోంది. ముఖ్యంగా చిన్న వ్యాపారులు, మహిళలు, కిరాణా దుకాణదారులు సులభంగా నమ్మే వర్గంగా భావించి వారినే ఎక్కువగా సంప్రదిస్తున్నారు. వారిలో చాలామంది సోషల్ మీడియా సమాచారం నిజమో కాదో పరిశీలించకుండా నమ్మే పరిస్థితిని మోసగాళ్లు ఉపయోగించుకుంటున్నారని అన్నారు.

### »» విజయవాడ ప్రయాణాల పేరుతో మభ్యపెట్టడం

కొంతమందిని విజయవాడ, హైదరాబాద్ వంటి నగరాలకు రావాలని చెప్పి అక్కడ డీలింగ్ జరుగుతుందని నమ్మబలుకుతున్నారు. దీంతో కొందరు నిజంగానే ప్రయాణాలకు సిద్ధమవుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. నష్టపోయిన బాధితులు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న ధరలు పూర్తిగా అవాస్తవమని వారు స్పష్టం చేస్తున్నారు.

ప్రజలు అప్రమత్తంగా లేకపోతే జేబులు ఖాళీ కావడం తప్పదు అని బాధితులు స్పష్టంగా హెచ్చరించారు. ఏదైనా ఆఫర్ నిజమో కాదో నిర్ధారించకుండా ముందస్తు చెల్లింపులు చేయవద్దని సూచించాడు. ఇలాంటి మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ శాఖ ముందస్తు చర్యలు తీసుకుని గ్రామాల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ఫేక్ ప్రచారాలను అరికట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటేనే ఇలాంటి ఘటనలు తగ్గుతాయని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం



**దమ్మపేట,ఏప్రిల్ 14,(ప్రజాజ్యోతి) :** దమ్మపేట మండలంలోని మందలపల్లి క్రాస్ రోడ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ, పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్, అశ్వారావుపేట సీఐ, దమ్మపేట ఎస్సై, ఎంపీడీవో, ఎంఈఓ సమక్షంలో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మందలపల్లి సర్పంచ్, దమ్మపేట సర్పంచ్, గ్రామ ప్రజలు, విద్యార్థులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భారతీయుల గుండెల్లో పదిలంగా ఉండే మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్





- **భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్**

**భద్రాచలం, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి:** భారత రాజ్యాంగ రూపశిల్పి, న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయుల గుండెల్లో పదిలంగా ఉండే మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు, మహిళలు, కార్మికుల, కర్షకుల, అణగారిన వర్గాల హక్కుల కోసం సామాజిక ,ఆర్థిక, సాధికారత కోసం జీవితాంతం తపించి ఆలు పెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు, తదితర వర్గాలకు సమన్వయం జరిగేలా అంటరానితనంపై ఆయన పూరించిన సమర శంఖం నేటికి అగ్ర జ్వాలలు పేళ్ళు బూకుతునే ఉందని ,దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం, ఆలు పెరగని పోరాటం చేసిన మహనీయుడని, దళితుల పట్ల నాడు ఉన్న వివక్షల రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదని ఆయన అన్నారు. కులాలు అనేది మనం సృష్టించుకున్నామని, ఎన్ని ప్రభుత్వాలు మారినా అంబేద్కర్ ఆశయాలు ఎవరు మార్చలేరని, బడుగు బలహీన వర్గాల హక్కులకు ఎలాంటి అవరోధాలు కలగ కూడదనే ఉద్దేశంతో వారికి కచ్చితమైన సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకునేందుకు భరోసాని, భవిష్యత్తు ఇచ్చేలా తన ఆరోగ్యం ను లెక్కచేయకుండా భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి రూపొందించిన మార్గదర్శకుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని, ప్రతి ఒక్కరు మంచిగా చదువుకొని వృద్ధిలోకి రావాలని, చదువే మనిషికి మూడో నేత్రమని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ ఈ దేశంలో జన్మించడం భారతజాతి చేసుకున్న అదృష్టమని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని గిరిజన ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులు ఆయన చూపిన మార్గంలో నడవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, ఆర్.సి.ఓ గురుకులం అరుణకుమారి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, పివిటీజి అధికారి గన్యానాయక్, ఏపీఓ పవర్ వేణు, డీఎం జీసిసి సమ్మయ్య, ఏ సీఎంవో రమేష్, ఏ డి ఎం హెచ్ ఓ సైదులు, ఏవో సున్నం రాంబాబు, డీఎస్ఓ ప్రభాకర్ రావు,మేనేజర్ ఆదినారాయణ, జయరాజ్ మరియు పర్యవేక్షకులు ఐటీడీఏ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సబ్ కలెక్టర్ కార్యాలయంలో....**

మన దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రజలు స్వయంగా పరిపాలించుకునే విధంగా భారత రాజ్యాంగం రూపకల్పనలో బాబాసాహెబ్ అంబేద్కర్ ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి మనకు అనేక రకాల హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తిగా గుర్తించబడ్డాడని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు.

మంగళవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఆవరణలో సిబ్బందితో కలిసి బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా విద్య, ఆర్థిక, నీటి పారుదల తదితర రంగాల్లో ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని అన్నారు. ఒక వ్యక్తి, ఒక ఓటు అనే సూత్రాన్ని స్థిరపరిచిన గొప్ప నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని, కుల, మత విభేదాలకు అతీతంగా సమానత్వ భావనను నెలకొల్పిన ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మన మందరం ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో సబ్ కలెక్టర్ కార్యాలయంలోని వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## వివక్షలేని సమాజ నిర్మాణమే అంబేద్కర్ కు నిజమైన నివాళి- ఎమ్మెల్యే జారె

- **దమ్మపేటలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు**



**దమ్మపేట,ఏప్రిల్ 14,(ప్రజాజ్యోతి) :** దమ్మపేట మండలంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ వంటి మహత్తర విలువలను దేశానికి అందించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ప్రతి ఒక్కరూ అంబేద్కర్ గారి బాటలో నడుస్తూ విద్య, సమాన హక్కులు, సామాజిక అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను కార్యరూపంలోకి తీసుకువచ్చే దిశగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని చెప్పారు. నేటి సమాజంలో వివక్షలకు తావులేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగపతి, సీఐ నాగరాజు రెడ్డి, ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ వాసం రాణి, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పలు గ్రామపంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- **ఆరుగురు అదుపులో**

**దమ్మపేట,ఏప్రిల్ 14,(ప్రజాజ్యోతి):** దమ్మపేట మండలంలోని దురదపాడు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వ్యక్తులపై పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నిందితుల వద్ద నుండి రూ.7,400 నగదు,ఐదు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఘటన స్థలం నుండి మరో ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. పరారీలో ఉన్న వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని, పేకాట వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంచుతున్నామని తెలిపారు. ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**దమ్మపేట,ఏప్రిల్ 14,(ప్రజాజ్యోతి):** దమ్మపేట కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గొంది మురళి మోహన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా న్యాయవాదులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ సమానత్వం కోసం, అంటరానితనాన్ని నిర్మూలించడానికి చేసిన పోరాటం, రూపొందించిన చట్టాల ప్రాముఖ్యత గురించి ప్రసంగించారు. సమాజంలో సమాన హక్కులు కల్పించడంలో ఆయన చేసిన కృషి అపారమని, ఆయన ఔన్నత్యాన్ని ప్రతి ఒక్కరూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ వైస్ ప్రెసిడెంట్ ముప్పిడి శ్యామ్ సుధాకర్, సెక్రటరీ తుమ్మ రాంబాబు, సీనియర్ లాయర్ ఆడమ్స్, కోశాధికారి తామా బాలరాజు, న్యాయవాదులైన కాలం సంధ్యా రాణి, సంజయ్, ఉదయ్ కుమార్, అప్పారావు, భవానీ కృష్ణ, దర్గావలి, అరుణ కుమారి, శ్వేత పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**చుంచుపల్లి , ఏప్రిల్ 14 ( ప్రజాజ్యోతి )** డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ సభ్యుడు జే.బీ. శౌరి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో జే.బీ. శౌరి మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత విశేషాలు, రాజ్యాంగ నిర్మాణంలో చేసిన కృషిని స్మరించుకున్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు ఆదర్శప్రాయమని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిక్కసాని నాగేశ్వర రావు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు ఎమ్.డి. గౌస్ మోహినుద్దీన్, రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి రామ్ లక్ష్మణ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, 58వ డివిజన్ కార్పొరేటర్ ఎండి దావూద్, మాజీ కౌన్సిలర్ తంగేళ్ల లక్ష్మణ్, మోరే రమేష్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు పెగడ బిక్షపతి, సీనియర్ నాయకులు దారా చిరంజీవి, గాండ్ల సురేష్, నరసింహారావు, ఎలుకపల్లి లక్ష్మయ్య, ఏలూరి రామదాసు, కరీం, నిరంజన్ రెడ్డి, యాకూబ్ కాద్రి, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల బంధువు

- **ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రాజ్యాంగ నిర్మాత**



**అశ్వారావుపేట , ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :** బలహీన వర్గాల బంధువుగా ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని పలువురు వక్తలు కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మున్సిపాలిటీతో సహా మండల పరిధిలో వివిధ గ్రామాల్లో పలు పార్టీల నాయకులు అధికారులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి అనలేని సేవలు అందించారని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా అందరికీ సమన్యాయం కల్పించేలా రాజ్యాంగాన్ని రచించారన్నారు ఆయన ఈరోజు మన ముందు లేకపోయినా మన గుండెల్లో చిరస్థాయిగా ఎప్పటికీ నిలిచి ఉంటారని కొనియాడారు. అనంతరం జై భీమ్ నినాదాలతో బి ఆర్ అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు.

## ఉపాధ్యాయుల డిమాండ్లు పరిష్కరించాలి: సాబీర్ పాషా



**చుంచుపల్లి , ఏప్రిల్ 14 ( ప్రజాజ్యోతి )**ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా డిమాండ్ చేశారు. పీఆర్టీయూ తెలంగాణ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో అమరవీరుల స్తూపం వద్ద కొనసాగుతున్న నిరసన దీక్షా శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు, పీఆర్సీ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, 51 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని అన్నారు. మున్సిపల్ పాఠశాల ఉపాధ్యాయులకు 17% మరియు 13% హెచ్‌ఆర్‌ఏ అమలు చేయాలని ఉద్యోగులకు హెల్త్ కార్డులు, బీమా సదుపాయం కల్పించాలని కోరారు. ఉపాధ్యాయుల పోరాటం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, గనిగళ్ల వీరాస్వామి, వంగ వెంకట్, ఏర్వ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి: యెర్రా కామేష్



**కొత్తగూడెం, ఏప్రిల్ 14 ( ప్రజాజ్యోతి )** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో కార్యాలయం వద్ద చిత్రపటానికి, పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే వివక్షను ఎదుర్కొన్న అంబేద్కర్ విద్యను ఆయుధంగా మార్చుకుని ప్రపంచ మేధావిగా ఎదిగారని పేర్కొన్నారు. ఆయన రచించిన భారత రాజ్యాంగం బలహీన వర్గాలకు రక్షణ కవచంగా నిలిచిందన్నారు. ప్రతి ఇంట్లో రాజ్యాంగ పుస్తకం ఉండాలని, అందరూ చదవాలని సూచించారు. అంబేద్కర్ జీవితం అణగారిన వర్గాల అభివృద్ధికి అంకితమైందని, అది అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లిఖార్జున రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, చెనిగరపు నిరంజన్ కుమార్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నిట్ట నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమీక్ష సమావేశం

**పినపాక,ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పినపాక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ సెక్రటరీలతో ఎంపీడీవో వెంకటేశ్వర రావు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల వారీగా అవసరాల గుర్తింపు, ప్రభుత్వ పథకాల సమర్థ అమలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా తాగు నీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్యుత్, విద్యా సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అలాగే ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వేగంగా పరిష్కరించే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని, ఎలాంటి లోపాలు లేకుండా పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు





**కొత్తగూడెం, ఏప్రిల్ 14 ( ప్రజాజ్యోతి )** బీజేపీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు కొత్తగూడెం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, బీజేపీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, బీజేపీ రాష్ట్ర నాయకులు జీవీకే మనోహర్, జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు మహిళా సాధికారత కోసం తీసుకున్న నిర్ణయాలు దేశ అభివృద్ధికి బలమైన ఆధారంగా నిలుస్తున్నాయని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశాన్ని నిలబెట్టడంలో ఆయన కీలక పాత్ర పోషించారని చెప్పారు. రాజ్యాంగం ద్వారానే ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, మానవ హక్కులు లభించాయని వివరించారు. మహిళా సాధికారతకు రాజ్యాంగ పరిరక్షణ కల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా మహిళల హక్కుల కోసం హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టి ఆ బిల్లు ఆమోదం కోసం తన మంత్రి పదవికే రాజీనామా చేసిన త్యాగధనుడని గుర్తుచేశారు. దేశ అభివృద్ధికి మహిళల భాగస్వామ్యం కీలకమని చట్టసభల్లో మహిళలకు గౌరవప్రదమైన స్థానం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ 2023 సెప్టెంబర్‌లో ఆమోదింపజేశారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ల అమలు అవసరాన్ని నారీ శక్తి వందన్ అధినియం ద్వారా ప్రాధాన్యంగా తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సాధికారత దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మహిళల అభివృద్ధికి, సమాజ ప్రగతికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బలగం శ్రీధర్, దురుశెట్టి కుమార్, ఇస్లావత్ బాలకిషోర్, జల్లరపు శ్రీను, రాకేష్, రామారావు, నవీన్, రవీందర్, చిన్ని, కళ్యాణ్, పెద్దిరాజు, మహిళా నాయకురాలు సముద్రాల గాయత్రి తదితరులు, పార్టీ కార్యకర్తలు మరియు అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే కోరం





**టేకులపల్లి,ఏప్రిల్14,ప్రజాజ్యోతి:**ఇల్లందు నియోజకవర్గం లోని టేకులపల్లి మండలానికి చెందిన 73 మందికి 17 లక్షల 19వేల రూపాయలు మంజూ రైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నా రు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని ఆయన అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలుస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు ప్రజా పాలన ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సిఎంరేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే కోరం కనకయ్య కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు కోరం సురేందర్, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు,సర్పంచూలు, యువజన నాయకులు, లబ్ధిరాలు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

- క్రీడలు మానసిక ఉల్లాసానికి అవసరం - సి ఐ రాజు వర్మ
- క్రీడలు క్రమశిక్షణను స్నేహభావాన్ని, పెంపొందిస్తాయి
- నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి

**చర్ల, ఏప్రిల్ 14:( ప్రజా జ్యోతి ):** చర్ల మండల కేంద్రంలో గల గడింకోట క్రీడా ప్రాంగణంలో మంగళవారం చర్ల 10 మెగా అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ఫ్రెండ్లీ మ్యాచ్ లో భాగంగా పోలీస్ 11 వర్సెస్ టిఎస్ ఎండిసి జట్ల మధ్య సెమీ ఫైనల్ హోరాహోరీ క్రికెట్ మ్యాచ్ జరిగింది, ఈ మ్యాచ్ టిఎస్ఎండిసి విజయం సాధించింది, ఈ సందర్భంగా సిఐ రాజవరం మాట్లాడుతూ క్రీడలు మానసిక మరియు శారీరక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరిలో క్రీడా స్ఫూర్తి ఉండటం ద్వారా ఆరోగ్యంతో పాటు బాడీ ఫిట్నెస్ కూడా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం నెహ్రూ కప్ ఫౌండర్ టీవీ బాలయోగి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యాభివృద్ధికి దోహదపడతాయని, క్రమశిక్షణను స్నేహభావాన్ని, పెంపొందిస్తాయని నెహ్రూకప్ క్రికెట్ టోర్నమెంట్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి పేర్కొన్నారు. చర్ల యువత ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన చర్ల – 10 మెగా అంతర్ రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ఫ్రెండ్లీ మ్యాచ్ విజేతల బహుమతి ప్రధానోత్సవం వేడుకలో ఆయన పాల్గొని, విన్నర్స్ రన్నర్స్ కు 'ఈమాట' తెలుగు దినపత్రిక తరపున ట్రోఫీలు అందజేశారు. క్రికెట్ పోటీల నిర్వాహకులను ఆయన అభినందించారు. చర్ల ప్రజల సహకారాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నర్సిరెడ్డి కేశవ్,కొత్తపల్లి ఆంజనేయులు, కోటేరు శ్రీనివాస్ రెడ్డి, లంక రాజు, టిఎండిసి అధికారులు, టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

